క్లుప్తంగా

వేధింపులు ఆపాలి



ఎల్లారెడ్డిరూరల్: అధికారుల వేధింపుల నుంచి రక్షించాలని కోరుతూ విద్యుత్ సబ్ స్టేషన్లలో పని చేస్తున్న ఆపరేటర్లు సోమవారం ఎల్లారెడ్డి విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఎక్కువ సమయం డ్యూటీలు వేయడమే కాకుండా వేతనాలలో కోత విధిస్తున్నారని ఆరోపించారు. డీఈ గణేష్ సమస్య పరిష్కరించడంతో ఆపరేటర్లు ఆందోళన విరమించారు.

జనారణ్యంలోకి జింక



పిట్లం: జింక పిల్ల దారితప్పి సోమవారం పిట్లంలోని నేతాజీ కాలనీలోకి రావడంతో వాటిని స్థానికులు పట్టుకొని అటవీశాఖ సిబ్బందికి అప్పగించారు. కుక్కలు జింక పిల్లపై దాడి చేయడంతో స్థానికులైన హన్ను, వాసరి రమేష్ రక్షించి చికిత్స నిమిత్తం పశువుల ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించారు. గాయాలు తగ్గేవరకు సంరక్షించి అనంతరం అటవీ ప్రాంతంలో వదిలేస్తామని అటవీశాఖ సిబ్బంది వెల్లడించారు.

బాధ్యతల స్వీకరణ

భిక్కనూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి నియమించిన ఇద్దరు డాక్టర్లు ఆదర్శ, హేలీమా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

వేధిస్తే ఫిర్యాదు చేయాలి



ఎల్లారెడ్డిరూరల్: వేధించినా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా 1098 లేదా 100 నంబర్‌కు ఫోన్ చేయాలని సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ సాయవ్వ విద్యార్థినులకు సూచించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రేమ, ప్రలోభాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సైకాలజీ సోషల్ కౌన్సిలర్ పుష్ప, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన

నస్రుల్లాబాద్ (బీర్కూర్) : బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల నిర్మాణ పనులను సోమవారం ఎంపీపీ రఘు, తదితరులు పరిశీలించారు. ఆయన వెంట నాయకులు గంగారాం, పుల్లెని బాబురావ్, మన్నన్, లాయక్, రవీందర్ జెట్టి తదితరులు ఉన్నారు.

మహిళల విద్య కోసం ఫాతిమ షేక్ కృషి



కామారెడ్డి అర్బన్: ముస్లిం తొలి మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజికాభివృద్ధి, మహిళల విద్య కోసం ఆమె కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కే.సుదర్శన్, మహిళా అధ్యక్షురాలు పోషవ్వ, న్యాయవాది క్యాతం సిద్ధిరాములు, నాయకులు రజనీకాంత్, రాజీవ్‌కుమార్, అఖిల్‌రావు, అరవింద్, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, మధూరి, లత పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ప్రయాణమే సురక్షితం

పిట్లం: ఆర్టీసీ బస్సులో ప్రయాణమే సురక్షితమని బాన్సువాడ డిపో మేనేజర్ సదాశివ పేర్కొన్నారు. మండలంలోని చిల్లర్గి గ్రామంలో సోమవారం ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

పెద్దకొడప్‌గల్: మండలంలోని కాటేపల్లి, పెద్ద కొడప్‌గల్ గ్రామలల్లో సోమవారం ఆర్టీసీ సిబ్బంది ప్రజలకు అవగహన కల్పించారు. మేనేజర్ సదాశివ్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సంస్థ ఆదాయం పెంచలన్నారు. కాటేపల్లి సర్పంచ్ విఠల్, పెద్దకొడప్‌గల్ కోఆప్షన్ సభ్యుడు జఫార్‌షా పాల్గొన్నారు.



మాస్టర్ ప్లాన్ అమలుకు సిద్ధం?

- బాన్సువాడలో సర్వే పూర్తి
- ముసాయిదాపై తొలుత అభ్యంతరాలు స్వీకరించాలని అధికారుల నిర్ణయం



బాన్సువాడ టౌన్: బాన్సువాడ మున్సిపాలిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. గత నెలలో సర్వే పూర్తయింది. పట్టణాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని ప్రభుత్వం 2018లో నిర్ణయం తీసుకుంది. 2019 మార్చిలో మాస్టర్ ప్లాన్ ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే ఆ తర్వాత ఎలాంటి నిర్ణయం వెల్లడించలేదు.

ఇదీ మాస్టర్ ప్లాన్..

పట్టణాన్ని ఐదు జోన్‌లుగా గుర్తించారు. ఇందులో రెసిడెన్షియల్, కమర్షియల్, సెమీ పబ్లిక్, ఇండస్ట్రీయల్, న్యాచురల్ జోన్‌గా విభజిస్తారు. పట్టణీకరణ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపొందించే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. గత నెలలో మున్సిపాలిటీలో బృందం సర్వే చేసి ముసాయిదాను సిద్ధం చేశారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలలతో కలిపి మాస్టర్ ప్లాన్ అమలు చేయనున్నారు. త్వరలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై ముసాయిదాను ప్రభుత్వానికి పంపనున్నారు.

కామారెడ్డిలో ఆందోళనతో అప్రమత్తం..

మాస్టార్ ప్లాన్ విషయమై కామారెడ్డిలో కొన్ని రోజులుగా ఆందోళన కొనసాగుతున్న దృష్ట్యా ముందుగా ముసాయిదాపై అభ్యంతరాలు స్వీకరించాలని, లేకపోతే బాన్సువాడలోనూ ఆందోళనలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

రహదారులకు పెద్ద పీట..

మాస్టర్ ప్లాన్ జోన్‌లో రెగ్యులైజేషన్ తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో అడ్డగోలుగా చేపడుతున్న నిర్మాణాలకు బ్రేక్ పడనుంది. నిర్దేశిత జోన్‌లో మాత్రమే నివాస భవనాలకు అనుమతి ఇస్తారు. మాస్టర్ ప్లాన్ అమలులో భాగంగా రెసిడెన్సియల్, విద్యా సంస్థలు, ఆస్పత్రులు కలిగిన ప్రాంతాలను రెసిడెన్సియల్ జోన్‌గా పరిగణిస్తారు. ఈ కాలనీల్లో కనీసం 40 నుంచి 60 అడుగులు రోడ్ల కోసం కేటాయిస్తారు. ఇండస్ట్రీయల్ జోన్, న్యాచురల్ జోన్‌లలో పక్కా రోడ్ల నిర్మాణం చేపడతారు.

సర్వే పూర్తి

మాస్టర్ ప్లాన్ కోసం సర్వే పూర్తి చేశారు. త్వరలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి అనంతరం ముసాయిదాను ప్రభుత్వానికి నివేదిస్తాం. –రమేష్, కమిషనర్, బాన్సువాడ

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్

దోమకొండ: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అంచనూరు నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సంఘమేశ్వర్ గ్రామంలో జలగం తిరుపతిరావ్ పేరుతో జేటీఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిని చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, మహిళలకు రుణాలు, గ్రామీణ ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికల నిర్మాణాలు చేప ట్టిన విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్‌లు నల్లపు అంజలి, నరేష్, బురాని సమత, వైస్ ఎంపీపీ బాపురెడ్డి, ఉప సర్పంచ్‌లు గజవాడ శ్రీకాంత్, నరేష్, ఎంపీటీసీ సభ్యులు రమేష్, శంకర్, ఫిరంగి రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంద్ర మధుసూధన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఏంపీవో బ్రహ్మం

పిట్లం: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీవో బ్రహ్మం గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లకు సూచించారు. ఎంపీపీ కవిత అధ్యక్షతన సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేంకటేశ్వర్లు, మండల అధికారులు తదితరలు పాల్గొన్నారు.



భిక్కనూరుకు చేరిన కంటి వెలుగు సామగ్రి

ఆస్పత్రికి చేరిన సామగ్రి

భిక్కనూరు: ప్రభుత్వం ఈ నెల 18 నుంచి ప్రాతిష్టాత్మకంగా చేపట్టనున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించిన సామగ్రి మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి చేరింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్లు సూచించారు.

సమస్యలకు పరిష్కారం ఏదీ?

- అధికారులను నిలదీసిన సభ్యులు



వేదికపై ఎంపీపీ దశరథ్‌రెడ్డి, జెడ్పీటీసీ

రామారెడ్డి: క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను ప్రతి సమావేశంలో ప్రస్తావించినా అధికారులు వాటిని పరిష్కరించడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి అధ్యక్షతన రైతు వేదికలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆర్‌అండ్‌బీ, వ్యవసాయ, మిషన్ భగీరథ పథకాల్లో నెలకొన్న సమస్యల గురించి సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశంలో ప్రస్తావించారు. గంగమ్మ వాగు బ్రిడ్జి పునరుద్ధరిస్తామని గత సమావేశంలో ఆర్‌అండ్‌బీ డీఈ శ్రీనివాస్ హామీ ఇచ్చినా కనీసం తాత్కాలిక ఏర్పాట్లు కూడా చేయలేదని సభ్యులు నిలదీశారు. ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తున్నా వ్యవసాయాధికారులు పట్టించుకోవడం లేదని ఉప్పల్‌వాయి సర్పంచ్ గంగరాం పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు ప్రతి గ్రామంలో ఉన్నా వాటిని పరిష్కరించడం లేదన్నారు. సమస్యలపై అధికారులు స్పందించకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపీపీ హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ రవీందర్‌రావు, ఇన్‌చార్జి తహసీల్దార్ సాయిలు, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరెడ్డి, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో సవిత తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగును నివారించాలి



మోడెగాం గ్రామంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

సదాశివనగర్: మండలంలోని మోడెగాం గ్రామంలో సోమవారం మొక్కజొన్న పంటలను మండల వ్యవసాయాధికారి ప్రజాపతి, ఏఈవోలు శ్రీలక్ష్మీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్నకు ఆశించిన కత్తెర పురుగు నియంత్రణకు వేప నూనె, ఏమామెక్టిన్ బెన్‌జోట్ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

రామారెడ్డి: సాగు చేసిన పంటల వివరాలను తప్పని సరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని ఏఈవో రాకేష్ రైతులకు సూచించారు. ఆయన రామారెడ్డిలో పంటల వివరాలను ఆన్‌లైన్ నమోదు చేయడంతో పాటు వరి సాగులో వెదజల్లే పద్ధతుల గురించి అవగాహన కల్పించారు.

ఆధ్యాత్మికం

■ గోదా రంగనాథుల కల్యాణం

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పలువురు దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు గోదాదేవి, శ్రీ కృష్ణుని వేషాధారణలతో కోలాటం ఆడారు.

కామారెడ్డి రూరల్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి శివాలయంలో సోమవారం మహాయజ్ఞం నిర్వహించారు. ఆలయ కమిటీ మహారాజ పోషకులు



చిన్నోల్ల గోపాల్‌రావు, శ్రీనివాస్‌గౌడ్ శివస్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిట్టు నారాయణరావు, లద్దూరి లక్ష్మీపతియాదవ్, ఉరుదొండ నరేష్, నీలం వెంకటి, పాత రాజు, తన్నీరు శేఖర్, మామిండ్ల అంజయ్య, సాయాగౌడ్ పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపునకు సర్వే



కామారెడ్డిలో విచారిస్తున్న అధికారులు



సజ్జన్‌పల్లిలో సర్వే చేస్తున్న సీఆర్పీ రాజు

కామారెడ్డి రూరల్: బడిబయట పిల్లల గుర్తింపునకు సోమవారం కామారెడ్డి పట్టణం ఇందిరమ్మ కాలనీలో జిల్లా సెక్టోరియల్ అధికారి వేణుశర్మ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. నర్సన్నపల్లి, పాతరాజంపేట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజు, సాయిరెడ్డి, బీఎస్ గిరి సీఆర్‌పీలు చిరంజీవి, కాళిదాస్, రాములు ఆధ్వర్యంలో బడిబయట ఉన్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేరి్పంచాలని సూచించారు.

లింగంపేట: మండలంలోని సజ్జన్‌పల్లి, ఒంటర్‌పల్లి తదితర గ్రామాల్లో బడిబయట పిల్లలను సీఆర్పీలు గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి నలుగురిని బడిలో చేర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు రాజు, సంజీవ్‌కుమార్, గంగాధర్, రాజు, ఐఈఆర్‌పి శ్యామల, పాల్గొన్నారు.

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని అచ్చంపేట, లింగంపల్లి, మర్పల్లి గ్రామాల్లో సీఆర్పీ వరలక్ష్మి బడి బయటి పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఆరుగురిని గుర్తించామని వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేర్పిస్తామన్నారు.

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లిలో బడిమానేసిన ఐదుగురిని గుర్తించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించినట్లు ఎంఈవో ఎల్లయ్య తెలిపారు. ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లింబాద్రి, సీఆర్పీ సత్యనారాయణలను ఎంఈవో తన వెంట తీసుకొని చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడారు.



నిజాంసాగర్ మండలంలో..



భిక్కనూరు మండలం జంగంపల్లిలో..

కార్యవర్గం ఎన్నిక

■ మండల పాస్టర్ల కార్యవర్గం ఎన్నిక

లింగంపేట: మండల పాస్టర్ల సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి రాజ్‌కుమార్, కోశాధికారి జాన్‌మార్కు, సలహాదారులు సూర్యశ్యాముల్, రాజ్‌దాసు ఎన్నికయ్యారు.

■ మున్నూరుకాపు పటేల్ సంఘం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి మున్నూరుకాపు పటేల్ సంఘం అధ్యక్షుడిగా కాసర్ల రవీందర్, కార్యదర్శిగా నీలం సుధాకర్, కోశాధికారిగా ద్యావరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కాసర్ల రాజలింగం, నీలం మోహన్, ఉప కార్యదర్శులుగా కాసర్ల నర్సింలు, కాసర్ల లింగం ఎన్నికయ్యారు.



ఎన్నికైన పాస్టర్ల కార్యవర్గ సభ్యులు

క్రీడా సమాచారం..

■ డివిజన్ స్థాయి టోర్నమెంట్ ప్రారంభం



నస్రుల్లాబాద్ (బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలో సోమవారం మ్యాకల సంతోష్ స్మారక డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంటును రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆవారి గంగారాం ప్రారంభించారు. నిర్వాహకులు కృష్ణ, తరుణ్ మాట్లాడుతూ టోర్నమెంట్ 14వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇరుజట్ల సభ్యులు, యువకులు చంద్రకాంత్, సాయికుమార్, భవాని సింగ్, ధర్మతేజ, అరిగే శ్రీకాంత్, హన్మండ్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లంపేటలో..



మాచారెడ్డి: మండలంలోని ఎల్లంపేటలో షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గణేష్ నాయక్, బ్రహ్మానందరెడ్డి క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే టోర్నీలో 11 టీమ్‌లు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నౌసిలాల్, శంకర్, బన్సిలాల్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

■ కరాటేతో ఆత్మరక్షణ

దోమకొండ: కరాటేతో ఆత్మరక్షణ కలుగుతుందని కరాటే గ్రాండ్ మాస్టర్‌లు బీకే పవార్, దీరజ్ పవార్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి



బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్ మాస్టర్‌లు కామిండ్ల రాజయ్య, సీనియర్ మాస్టర్‌లు కామిండ్ల నవీన్, స్వామి, రాజేందర్, సిద్దరాములు, సాయినాథ్, సిద్దు, చింటు, రోహిత్, సంతోష్, సాత్విక్, రాహుల్, రిషి, నితిన్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

■ జనగామ విద్యార్థుల ప్రతిభ..



బీబీపేట: జిల్లా స్థాయిలో ఇటీవల నిర్వహించిన కరాటే పోటీల్లో జనగామ గ్రామానికి చెందిన విద్యార్థులు ట్రోఫీ సాధించినందుకు సోమవారం వ్యాపారవేత్త సుభాష్‌రెడ్డి కరాటే శిక్షకుడు కొండ లక్ష్మీనర్సును సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బోదాసు సాయికుమార్, బాబు, రవీందర్ పాల్గొన్నారు.

■ పరుగు పందెం విజేతకు సన్మానం



భిక్కనూరు: నిజామాబాద్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి 800, 600 మీటర్ల పరుగుపందెంలో మొదటి స్థానంలో నిలిచిన భిక్కనూరుకు చెందిన దేవుని భరత్‌రాజ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో విండో చైర్మన్ గంగ్లళ భూమయ్య, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు బండి రాములు, గజ్జల భిక్షపతి, నంద అంజనేయులు, గంగల్ల రమేషు, నీల సిద్దయ్య, గడ్డం గంగారాం, గంగల రమేషు, దేవుని గంగారాం, గంగల్ల ఎల్లయ్యలు పాల్గొన్నారు.

■ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోటీలు



రాజంపేట: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 12 నుంచి రాజంపేటలో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పోటీలను ఎస్సై ప్రారంభించారు.

■ క్రీడాకారుడికి సన్మానం



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని గిర్నితాండకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు సాయిసిద్దార్థను సోమవారం మాజీ జెడ్పీచైర్మన్ దఫేదార్ రాజు ఘనంగా సన్మానించారు. గిరిజన తండా నుంచి జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడం గర్వకారణంగా ఉందన్నారు. మున్ముందు మరింత ముందుకు వెళ్లాలని అందుకు తన వంతు సహాయం అందిస్తానని మాజీ జెడ్పీచైర్మన్ హామి ఇచ్చారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు గంగారెడ్డి, వాజిద్ అలీ, కడావత్ శ్రీనివాస్, చెందర్ రాథోడ్, శ్రీధర్‌రెడ్డి, రెడ్యానాయక్, అబ్జల్, కాశయ్య, రామాగౌడ్, గంగారాం తదితరులు ఉన్నారు.

పేదలకు వరం కల్యాణలక్ష్మి పథకం

నిజాంసాగర్(జుక్కల్): పేద కుటుంబాలకు కల్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని ఉమ్మడి నిజామాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పలువురి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పం ణి చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్, ఆర్ఐ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, గంగారెడ్డి, గైని. విఠల్, మనోహర్, నర్సింహారెడ్డి, వాజిద్‌అలీ, రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మొక్కలను సంరక్షించాలి

నాగిరెడ్డిపేట: పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో రఘు సూచించారు. మండలంలోని పోచారం, చీనూర్ గ్రామాలలో ఆయన పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు తిరుపతి, సరేందర్ ఉన్నారు.

భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు

నస్రుల్లాబాద్ (బీర్కూర్): మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘ భవనానికి రూ 10 లక్షలు మంజూరయ్యాయి. నిధుల మంజూరుకు కృషి చేసిన స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ద్రోణవల్లికి ఆ సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నాగన్న, ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, ఎంపీటీసీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

నాగిరెడ్డిపేట: మండలంలోని ఆత్మకూర్‌లో రూ. 16 లక్షలతో చేపడుతున్న ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ పనులను జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, సర్పంచ్ బాల్‌రెడ్డి పరిశీలించారు.

ఉపాధి పనులపై అవగాహన

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండల కేంద్రంలో సోమవారం సామాజిక తనిఖీ బృదం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం హక్కులు, పనులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ఆవరి గంగారాం, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నస్రుల్లాబాద్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ పాల్త్య విఠల్ సూచించారు. మండలంలోని అంకోల్ తండాలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు బాల్ రాజు, ఉపాధ్యాయులు శ్రీచంద్ ఉన్నారు.

11న 2కే రన్

ఎల్లారెడ్డి: పట్టణంలో 11వ తేదీ 2కే రన్ నిర్వహించనున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు. 12న జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని 2కే రన్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

రేపు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

బాన్సువాడ టౌన్: బాన్సువాడలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో డీఈ కామేశ్వర్‌రావు తెలిపారు. బాన్సువాడ, బీర్కూర్, నస్రూల్లాబాద్ మండలాలకు చెందిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

తాడ్వాయి: మండలంలోని దేమికలాన్ గ్రామంలో సీసీ రోడ్ల పనులను సర్పంచ్ రాజు ప్రారంభించారు. సీసీరోడ్ల కోసం ఎమ్మెల్యే జాజాల సరేందర్ రూ. 35 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సవ్వ, ఉప సర్పంచ్ ఇందిర, కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

గోపాల్ మహారాజ్ భిక్షాటన

బిచ్కుంద: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో జుక్కల్ శ్రీరామ మందిరం మఠాధిపతి శ్రీ గోపాల్ మహారాజ్ భిక్షాటన చేశారు. ప్రతి ఏటా మందిరంలో భక్తులకు వసతులతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా భిక్షాటన చేసి కానుకలను స్వీకరిస్తారని భక్తులు తెలిపారు.